నమస్తే తెలంగాణ
DISTRICT SUPPLEMENT

మంచిర్యాల కుమ్రం భీం ఆసిఫాబాద్

శుక్రవారం 24 నవంబర్ 2023
FRIDAY, NOVEMBER 24, 2023

MANCHERIAL
KUMURAM BHEEM ASIFABAD

పేజీలు
PAGES : 12

బహిరంగ సభా స్థలంలో ఏర్పాటు చేసిన వేదిక

బహిరంగ సభా వేదిక వద్ద ఏర్పాట్లను పరిశీలిస్తున్న బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి దివాకర్ రావు

..2లో

కార్మిక క్షేత్రానికి గులాబీ బాస్

నేడు మంచిర్యాలలో సీఎం కేసీఆర్ 'ప్రజా ఆశీర్వాద సభ'

- అభ్యర్థి దివాకర్‌రావు విజయాన్ని కాంక్షిస్తూ పర్యటన
- భారీ ఏర్పాట్లు చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు, శ్రేణులు

గులాబీ దళపతి, ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు కార్మిక క్షేత్రమైన మంచిర్యాల జిల్లాలో పర్యటించనున్నారు. బీఆర్ఎస్ అభ్యర్థి నడిపెల్లి దివాకర్‌రావు విజయాన్ని ఆకాంక్షిస్తూ నిర్వహించే 'ప్రజా ఆశీర్వాద సభ'లో ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగిస్తారు. ఇప్పటికే ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోని ఎనిమిది నియోజకవర్గాల్లో సభలు దిగ్విజయంగా పూర్తి చేసుకొని నేడు(శుక్రవారం) బీఆర్ఎస్ శ్రేణుల్లో జోష్ నింపడానికి వస్తున్నారు. మంచిర్యాల కలెక్టరేట్ పరిధిలో బహిరంగ సభను ఏర్పాటు చేయగా.. ఎప్పటికప్పుడు సభా వేదిక పనులను అభ్యర్థితోపాటు ఎంపీ వెంకటేశ్ నేతకాని, నియోజకవర్గ ఇన్‌చార్జి, ప్రభుత్వ విప్ భాను ప్రసాద్ పర్యవేక్షిస్తున్నారు. సభకు 50 వేలకుపైగా మందిని తీసుకొచ్చేలా ప్రణాళికలు రూపొందించారు. సీఎం రాక సందర్భంగా సభా ప్రాంగణం పరిధి గులాబీ మయమైంది. వీధులు, కూడళ్ల వద్ద భారీ ఫ్లెక్సీలు, కటౌట్లు ఏర్పాటు చేశారు. **- మంచిర్యాల, నవంబర్ 23 (నమస్తే తెలంగాణ ప్రతినిధి)**